# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
కరీంనగర్ సిరిసిల్ల పెద్దపల్లి జగిత్యాల నిర్మల్
ఆదిలాబాద్ మంచిర్యాల నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం | 09 నవంబరు, 2025 | పేజీలు :08


## కరాటే మాస్టర్‌కు సినీ హీరో సుమన్ సన్మానం



**ప్రజాపక్షం/ముత్తారం :** సినీ హీరో సుమన్ చేతుల మీదుగా పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన కరాటే కోచ్ భూపెల్లి మొగిలి ని శాలువాతో సన్మానించారు. ఆల్ ఇండియా కరాటే టోర్నమెంట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అంబేద్కర్ స్టేడియంలో నవంబర్ 7వ తేదీ నుండి 9వ తేదీ వరకు నిర్వహిస్తున్న కరాటే టోర్నమెంట్‌కి ముఖ్య అతిథులుగా సినీ హీరో సుమన్ పాల్గొన్నారు. అలాగే ఈ కరాటే పోటీలకు పెద్దపల్లి జిల్లా ముత్తారం మండల కేంద్రానికి చెందిన కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి, ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామానికి చెందిన టీం కోచ్ కరాటే మాస్టర్ భూపెల్లి మొగిలి హాజరయ్యారు. ఈ సందర్భంగా సినీ హీరో సుమన్ చేతుల మీదుగా శాలువాలతో సన్మానించారు.

## రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పరిచిన
# ఘనత రేవంత్ రెడ్డిదే

### ఘనంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/రాజన్న సిరిసిల్ల :** సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జెడ్పిటిసిగా అరంగేట్రం చేసి, ఎమ్మెల్యే, ఎంఎల్సి, ఎంపీగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సారధిగా ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పరిచిన ఘనత రేవంత్ రెడ్డిదని కొనియాడారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలుస్తున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేసి గవర్నర్కు పంపిన ఘనుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సంగీతం శ్రీనివాస్, సూర దేవ రాజు, నేరెళ్ల శ్రీకాంత్ గౌడ్, వెంగళ లక్ష్మీ నరసయ్య, రాగుల జగన్, గోలి వెంకటరమణ, వెంగళ అశోక్, కళ్యాణ్, భాస్కర్ పాల్గొన్నారు.

## రెంజల్‌లో మొలకెత్తిన
# ధాన్యం పరిశీలన



**ప్రజాపక్షం/ఎడపల్లి:** అకాల వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయి, మొలకెత్తిన వరి ధాన్యాన్ని కిసాన్ మోర్చా జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీనివాస్ శనివారం రెంజల్ గ్రామ శివారులో పరిశీలించారు. నష్టపోయిన రైతుల స్థితిని చూసి ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతులకు సకాలంలో నష్ట పరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ముఖ్యంగా వర్షాలకు తడిసి, మొలకెత్తిన ధాన్యాన్ని ఎటువంటి తరుగు లేకుండా సోసైటీ ఐకేపీ సెంటర్లు కొనుగోలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఎటువంటి నష్టం వాటిల్లినా ప్రభుత్వం తరపున న్యాయం జరగకపోయినా దీనిపై జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు తెలుపుతామని శ్రీనివాస్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు. రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు కిసాన్ మోర్చా ఎప్పుడు అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రెంజల్ గ్రామ రైతులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పిఏసిఎస్ ఆధ్వర్యంలో
# ధాన్యం కొనుగోలు కేంద్రం

**ప్రజాపక్షం/మల్లాపూర్:** మల్లాపూర్ పిఏసిఎస్ ఆధ్వర్యంలో గుండంపల్లి రేగుంట గ్రామాలలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత నర్సయ్య శనివారం ప్రారంభించారు. ప్రభుత్వం రైతుల సౌకర్యార్థం ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలలోనే ధాన్యాన్ని విక్రయించి ప్రభుత్వం అందించే మద్దతు ధరను పొంది సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్టర్ మొరపాక శ్రీనివాస్. వైస్ చైర్మన్ నారాయణరెడ్డి, సొసైటీ కార్యదర్శి పాదం భూమేష్, రైతులు,తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ హామీలు నామాలు చేసి ఓట్లు అడగాలి

**ప్రజాపక్షం/పెద్దపల్లి రూరల్ :** కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చి ఓట్లు అడగాలని మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం రోజునజూబ్లీహిల్స్ నియోజకవర్గం లోని షేక్‌పేట్ డివిజన్ పరిధిలో సూర్యనగర్ లో ఇంటింటా ప్రచారంలో పాల్గొన్నారు. బిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత కు మద్దతుగా ఓటు కోరుతూ ప్రజలను కలిసి ప్రతి ఓటరు కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీతను గెలిపించాలిని కోరారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తోంది. ఎన్నికల



ముందు ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైంది. 6 గ్యారంటీలు కూడా కేవలం మోసపూరిత వాగ్దానాలుగా చేసి తెలంగాణ ప్రజలను మోసం చేసిందని, కాంగ్రెస్ మళ్లీ ఓటు అడిగి జూబ్లీహిల్స్ ప్రజలను మోసం చేయడమేనని అన్నారు.వారు చేసిన మోసానికి ప్రతి ఓటరు ఈసారి కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి ఓటుతో చెప్పాలని, జూబ్లీహిల్స్ ప్రజలు నిజాయితీగా నిలబడిన కేసీఆర్ బహుమతిగా, మాగంటి సునీతను ఘన విజయం సాధింపజేయాలని పిలుపునిచ్చారు.వారి వెంట స్థానిక నాయకులు తో పాటు పెద్దపల్లి నియోజకవర్గ నాయకుడు మోబిన్, మోకీం, పూదర్ చంద్రశేఖర్, కార్తీక్, సయ్యద్ జావేద్, డాక్టర్అజీజ్, ముత్యం లక్ష్మణ్,ఆదిల్ బి ఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## అధిక పరీక్ష రుసుము వసూలు చేయవద్దు!



**ప్రజాపక్షం/గోదావరిఖని:** రామగుండం మండలం గోదావరిఖని ప్రాంతంలోని కొన్ని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు ప్రభుత్వం నిర్ణయించిన పదో తరగతి పరీక్ష రుసుము కన్న అదనంగా వేయి రూపాయల నుంచి పదిహేను వందల రూపాయల వరకు వసూలు చేస్తున్నారని, అటి పాఠశాలలను గుర్తించి అనుమతులు రద్దు చేయాలని పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ ఉన్నతాధికారులను కోరుతున్నట్లు ఎ.ఐ.ఎస్.బి. జిల్లా కార్యదర్శి ఈర్ల రాంచందర్ కోరారు. అధికారులు పాఠశాలలను తనిఖీ చేయాలన్నారు. ఏ పాఠశాల యాజమాన్యమైన అధిక ఫీజు రుసుముకై విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే తల్లిదండ్రులు విద్యాశాఖ అధికారులకు ఫిర్యాదు చేయాలన్నారు. అదే విధంగా కొన్ని పాఠశాలల్లో కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్నారని, కనీస విద్యా అర్హత లేనివారితో బోధనలు చేయిస్తున్నారని, దీనిపై చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## ‘జూబ్లీహిల్స్’ ప్రచారంలో రామగుండం బిఆర్ఎస్ నాయకులు



**ప్రజాపక్షం/గోదావరిఖని :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో రామగుండం నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం ప్రచారం చేపట్టారు. రహమత్‌నగర్ డివిజన్‌లో ఇంటింటికి వెళ్లి బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీతకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ పాలనలో రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి, అమలైన సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో సునీతను గెలిపిస్తే నియోజకవర్గం అన్నివిధాల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రామగుండం పట్టణ అధ్యక్షుడు బొడ్డుపల్లి శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్లు కృష్ణవేణి, బొడ్డు రవీందర్, కుమ్మరి శ్రీనివాస్, నాయకులు మెతుకు దేవరాజు, నూతి తిరుపతి, జక్కుల తిరుపతి, దాసరి బాలరాజు, బుర్రి వెంకటేష్, ఆకుల రాజారామ్, సంధ్యారెడ్డి, గుర్రం పద్మ, విజయలు పాల్గొన్నారు.

## సమానత్వ సమాజ స్థాపనకై పోరాడుదాం



**ప్రజాపక్షం/కరీంనగర్‌సిటీ:** జార్జిరెడ్డి పిడిఎస్‌యు మొదటి ఆవిర్భావ దినోత్సవం సంధర్భంగా కరీంనగర్‌లో జిల్లా అధ్యక్షుడు రత్నం రమేష్ జెండా ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికి పోరాడిన జార్జిరెడ్డి ఆశయసాధనకు విధ్యార్థులు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీలో భూస్వామ్య, పెత్తందారీ భావజాలానికి వ్యతిరేకంగా విద్యార్థులను ఏకం చేసి అనేక ఉద్యమాలు చేసిన అరుణతార జార్జిరెడ్డి అని పేర్కొన్నారు. గత సంవత్సరంలో ఆవిర్భవించిన జార్జిరెడ్డి పిడిఎస్‌యు ఎన్నో ఆటుపోట్లతో విధ్యార్థులను ఏకం చేసి విద్యారంగ సమస్యలపై ఉద్యమాలు నిర్వహించిందన్నారు. విధ్యార్థి ఉద్యమాలు చేయడంలో జార్జిరెడ్డి పిడిఎస్‌యు ముందుంటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యను పేద విధ్యార్థులకు దూరం చేసే కుట్ర పన్నుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం విద్యలో కాషాయీకరణ జోడించి మత విద్వేషాలను సృష్టిస్తోందన్నారు. యూనివర్సిటీ సమస్యలను గాలికి వదిలేసి పేద విధ్యార్థులకు ఉన్నత విద్యను దూరం చేసే కుట్రలు చేస్తోందన్నారు. ఈ సమస్యలపై విధ్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా నాయకులు తరుణ్, శ్రీనివాస్, జగన్, రాజేష్, సురేందర్, మహేందర్, రాకేష్, సందీప్, సిద్దార్థ, నవీన్, సతీష్, రంజిత్ రాములు పాల్గొన్నారు.

## ఆల్ ఇండియా ఓపెన్ కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం/ముత్తారం :** కరీంనగర్ లో నిర్వహించిన ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్, 2025లో పోటీలలో మోడల్ పాఠశాల, కళాశాలకు చెందిన విద్యార్థులు పాల్గొని అత్యంత ప్రతిభ కనబరిచి బెస్ట్ టీమ్ కప్ సాధించారు.పెద్దపల్లి జిల్లా ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ పాఠశాల, కళాశాల చెందిన విద్యార్థులు కరీంనగర్‌లో నిర్వహించిన “ఆల్ ఇండియా ఓపెన్ కరాటే చాంపియన్‌షిప్ – 2025” లో అద్భుత విజయాన్ని సాధించి బెస్ట్ టీమ్ కప్ గెలుచుకున్నారు.ఈ పోటీల్లో కటా విభాగం లో పాల్గొన్న 32 మంది విద్యార్థులందరూ పతక విజేతలుగా నిలిచారు.మొత్తం 7 బంగారు, 8 వెండి, 17 రాగి పతకాలు సాధించి తమ ప్రతిభ, క్రమశిక్షణ, కృషిని ప్రతిబింబించారు.ఈ విజయంతో పాఠశాలకి జాతీయ స్థాయిలో గౌరవం లభించింది.పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు విజేతలందరినీ అభినందిస్తూ,ఈ ఘన విజయానికి కరాటే ట్రైనర్ శివాని కఠిన శిక్షణ, ప్రోత్సాహం, మార్గదర్శకత్వం ప్రధాన కారణమని పేర్కొన్నారు. విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచి పథకాలు సాధించడం పట్ల మండల విద్యాధికారి హరిప్రసాద్, ప్రిన్సిపాల్ సంతోష్ కేసరి, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల విజయంపై హర్షం వ్యక్తం చేస్తూ, ఈ విజయాలు ఇతర విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని పాఠశాల మరింత గౌరవం పొందుతుందని అన్నారు.

## రాజయ్య చూపు సజీవం



**ప్రజాపక్షం/రామగిరి:** కల్వచర్ల గ్రామానికి చెందిన వుదురుకోట రాజయ్య చనిపోగా, ఆయన కుటుంబ సభ్యులు గొప్ప నిర్ణయం తీసుకున్నారు. రాజయ్య నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి,లయన్స్ క్లబ్ డైరెక్టర్ గంట వెంకట రమణ రెడ్డి సమాచారం ఇచ్చిన వెంటనే సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి లింగమూర్తి సమన్వయంతో టెక్నీషియన్ ప్రదీప్ నేత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, అధ్యక్షులు మేకల మారుతి ,సానా రామకృష్ణ రెడ్డి మాట్లాడుతూ వుదురుకోట రాజయ్య కుటుంబం చేసిన నేత్రదానం గొప్ప సేవ. మనిషి ఈ లోకాన్ని విడిచి పోయినా, తన చూపుతో ఇంకొకరి జీవితంలో వెలుగు నింపడం చాలా మానవతా విలువలతో కూడిన నిర్ణయం తీసుకొని అందరికీ ఆదర్శం నిలిచారు ఈ కార్యక్రమంలో కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య,లయన్స్ క్లబ్ సభ్యులు, సదాశయ ఫౌండేషన్ వాలంటీర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/జమ్మికుంట:** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జన్మదినం సంధర్భంగా పట్టణ, మండల కాంగ్రెస్ ఆద్వర్యంలో జమ్మికుంట గాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యుడిగా, పిసిసి అధ్యక్షుడిగా సేవలందిస్తూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ప్రధాన కారకుడని, ఆరు గ్యారెంటీలను అమలు చేయడానికి విశేష కృషి చేస్తూ పేద ప్రజల కలను సాకారం చేస్తున్నారని తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వీరమనేని పరిసరామారావు, పిసిసి ఎగ్జిగ్యూటివ్ మెంబర్ సాయిని రవి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక, శివకుమార్ ఔడ్, తోట స్వప్న, పవన్ రాజు, పాతకాల అనిల్, ఎండి సలీం, అశోక్, పొనగంటి రవి, దేశిని శ్రీనివాస్, కుతాడు తిరుపతి, మిడిదొడ్డి శంకర్, తిరుపతి, శ్రీనివాస్, మురళి, ప్రవీణ్, దొడ్డె శ్రీకాంత్, ప్రణయ్, కమలాకర్, వాసాల సుధీర్, సాగర్, పాతకాల ప్రవీణ్‌లున్నారు.

### వేములవాడ టౌన్‌లో

**ప్రజాపక్షం/వేములవాడ టౌన్:** వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతుందని ఆయన నాయకత్వం యువతకు ప్రేరణగా నిలుస్తోంది అన్నారు. ముఖ్యమంత్రి పై శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆశీస్సులు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కూరగాయల కొమురయ్య, పులి రాంబాబు, చిలుక రమేష్, కోయిలకరి మస్తాన్, వంగల శ్రీనివాస్, అన్నారపు శ్రీనివాస్, ఫిర్ మొహమ్మద్, తదితరులు పాల్గొన్నారు

### చొప్పదండిలో

**ప్రజాపక్షం/చొప్పదండి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి 57వ జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నిజానపురం చందు ఆద్వర్యంలో స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరు మహేష్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ కొట్టె అశోక్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, నాయకులు వొళ్లాల కృష్ణహరి, మునిగాల చందు, గుర్రం రమేష్‌గౌడ్, ముద్దం తిరుపతి గౌడ్, ముద్దసాని రంగన్న, మావురపు రాములు, నెరుమాట్ల మల్లేశం, కళ్లెం రవీందర్, బీర్ల ఐలయ్య, చిల్ల ఐలయ్య, మారు తిరుపతిరెడ్డి, దూస కైలాషపతి, నూనె చందు, యువజన కాంగ్రెస్ నల్లాల అఖిల్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఇర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, గ్రామ అధ్యక్షుడు సత్తు శ్రీనివాస్, గడమల్ల గంగారం, జడి రాజు, మారం శ్రీనివాస్, ఒరుగుల శేఖర్, కనుమల్ల రాజశేఖర్, ఆకుల సురేష్, కొట్టె చంద్రయ్య, బొడిగె తిరుపతి, పాలూరి ప్రసాద్, పల్లపు కుమార్, శేఖర్, నెల్లి సంతోష్, సంబోజి సునీల్, చాంద్ పాషా, పెద్ది శ్రీనివాస్, ఎండి రజాక్, జహంగీర్, ఎలుగు రాజేందర్, గుర్రం రాజేందర్, బండారి అఖిల్, నాయకులున్నారు.

### ధర్మపురిలో

**ప్రజాపక్షం/ధర్మపురి :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంలో శనివారం కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.దేవస్థానం పాలకమండలి చైర్మన్ జక్కు రవీందర్, ధర్మకర్తలు,కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్ష ఉపాధ్యక్షులు సంగనబట్ల దినేష్,వేముల రాజేశ్,పట్టణ అధ్యక్షుడు చీపిరిశెట్టి రాజేశ్ తదితరులు ప్రధానాలయం శ్రీ యోగనంద లక్ష్మీ నృసింహ దేవాలయం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేరిట అర్చనలు ప్రత్యేక పూజలు జరిపించారు.అనంతరం భారీగా తరలివచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకుల సమక్షంలో స్థానిక నందీ చౌక్ వద్ద కేక్ కట్ చేసి మిఠాయి పంచిపెట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ..సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా గతంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ పారుపల్లి నూతన గ్రామకమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/ముత్తారం :** తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీమల సందీప్ ఆదేశాల మేరకు ముత్తారం మండలం పారుపల్లి గ్రామంలో ముత్తారం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బక్కతట్ల వినీత్ యాదవ్,గ్రామ కమిటీ ఎన్నిక ఇంచార్జి బియ్యని శివ కుమార్ ఆధ్వర్యంలో పారుపల్లి యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.పారుపల్లి యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ అధ్యక్షులుగా కరుపాకల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుదుగ్యాల మహేష్, ప్రధానకార్యదర్శి గడ్డి విజయ్,కార్యదర్శి బత్తుల కిరణ్, కోశాధికారి ముంజం రమేష్,అధికార ప్రతినిధి ముంజల అనిల్, ప్రచార కమిటీ కన్వీనర్ కోట రమాకాంత్ అలాగేకార్యవర్గ సభ్యులుగా నేరెడ్ల శ్రీకాంత్,గడ్డి అజయ్,సందీప్,అంజి తదితరులను ఎన్నుకున్నారు. పోతారం యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీఅధ్యక్షులుగా నెత్తెట్ల కిరణ్,ఉపాధ్యక్షులు ఇట్టం రమేష్, ప్రధానకార్యదర్శి తమ్మిశెట్టి రాజు, గోనెల సంతోష్,కోశాధికారి పులిగంటి వరప్రసాద్,అధికార ప్రతినిధిగా బత్తుల శంకర్,ప్రచార కమిటీ కన్వీనర్ గా జంగపెల్లి రాజ్ కుమార్ ఎన్నుకున్నారు. కార్యవర్గ సభ్యులుగాగుజ్జుల కార్తీక్,అభిలాష్, హరీష్,సుధాకర్, శ్రీకాంత్,బాలాజీ, సంతోష్, పవన్,రామకృష్ణ,నవీన్ లనుఎన్నుకున్నారు.



## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/గొల్లపల్లి :** దొర పాలనను అంతం అందించి తెలంగాణ రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తున్న పాలన దర్శకుడు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకలను జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం కేంద్రంలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి పరస్పరం తినిపించుకున్నారు.ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ సంతోష్ మాట్లాడుతూ తెలంగాణలో ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించిన ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రజల ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయి .అన్ని వర్గాల ఆశీస్సులు ఉన్న మన ముఖ్యమంత్రి కి భగవంతుడు గట్టి బలం సంకల్పం అందించాలని ఆకాంక్షించారు .అనంతరం మండల అధ్యక్షులు నిశాంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకువచ్చి అట్టడుగు బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి చెందుతుందని అన్నారు .రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ,ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడమే ధ్యేయంగా పనిచేస్తున్న గొప్ప నాయకుడని కొనియాడారు . ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు పరుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ఘనత సీఎం రేవంత్ రెడ్డికె దక్కిందని మహిళలకు మొదటి ప్రాధాన్యత కల్పించి అన్ని రంగంలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని వడ్డీ లేని రుణాలు ,మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం ,200 యూనిట్లు కరెంటు ఫ్రీ ,రైతులకు రుణమాఫీ ,విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ ,గురుకుల పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన భోజనం ,రైతులకు రైతు భరోసా ,సన్న వడ్లకు 500 బోనస్,ఇందిరమ్మ ఇండ్లు వంటి సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తున్న గొప్ప నాయకుడు సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు .అర్హులైన వారందరికీ కొత్త రేషన్ కార్డులు అందించడమే కాకుండా ,ఉచిత సన్న బియ్యం అందించి పేదల కడుపు నింపుతున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని అన్నారు. నిత్యం ప్రజా సేవలో నిమగ్నమవుతూ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడటంలో భగవంతుడు వారికి సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు .ప్రజలకు మరింత సుభిక్షంగా పాలన అందించేందుకు రాబోయే కాలంలో కూడా ప్రజల ఆశయాలకు అనుగుణంగా రాష్ట్రాన్ని ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు రేవంత్ రెడ్డికి భగవంతుడు మరింత శక్తిని , ఆయురారోగ్యాలను అందిస్తూ ఇంకా 10సంవత్సరాల పాటు ఈ రాష్ట్ర ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముస్కు నిశాంత్ రెడ్డి ,ఏఎంసీ చైర్మన్ బీమా సంతోష్ ,వైస్ చైర్మన్ రాజిరెడ్డి ,యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గౌతమ్ ,మార్కెట్ డైరెక్టర్లు జలంధర్ ,లక్ష్మణ్ ,కాంగ్రెస్ నాయకులు రాపల్లి గంగన్న , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల గుండెల్లో నిలిచిన నేత విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** పేద ప్రజల కష్టాలు తీర్చి వారి గుండెల్లో నిలిచిన నేత విజయ రమణారావు అని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు లైన్స్ క్లబ్ సుల్తానాబాద్ అధ్యక్షులు సౌత్ ఇండియా హ్యూమన్ రైట్స్ చైర్మన్ డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు అన్నారు. శనివారం పెద్దపల్లి శాసనసభ్యులు విజయ రమణారావు జన్మదినం సందర్భంగా మండలంలోని నరసయ్య పల్లి గ్రామంలో జన్మదిన వేడుకలను గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ జూపల్లి తిరుమల్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పేద ప్రజల కష్టాలు తెలిసిన నేత పెద్దపల్లి నియోజకవర్గానికి ఎమ్మెల్యే కావడం పెద్దపల్లి ప్రజలు చేసుకున్న అదృష్టమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్దపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలిపే విధంగా అనేక సంక్షేమ కార్యక్రమాలు ఎమ్మెల్యే విజ్జన్న నిర్వహిస్తున్నారని అన్నారు. ఎందరో గూడు లేని పేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించి, పేద ప్రజలకు సన్నబియ్యాన్ని పంపిణీ చేసి ప్రతి ఇంటిలో ప్రతి పేదవారి గుండెలో నిలిచిన నేతగా విజ్జన్న నిలిచారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అనితర సాధ్యులు సిఎం,ఎమ్మెల్యే విజయ రమణారావు



**ప్రజాపక్షం/సుల్తానాబాద్ :** అపూర్వ సోదరులు అనితర సాధ్యులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ చింతకుంట విజయ రమణారావు ల జన్మదిన వేడుకలు సుల్తానాబాద్ పట్టణంలో శనివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు బాణసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యకర్తలు పెద్ద సంఖ్యలు హాజరై విజయ రమణారావు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ నినాదాలు చేశారు. అలాగే, యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మాజీ సర్పంచ్ అంతటి పుష్పలత దంపతుల ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమాన్ని జరిపారు. సుమారు వేయిమందికి అన్నదానం చేశారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ జరిపారు. సీఎం రేవంత్ రెడ్డి,ఎమ్మెల్యే విజయ రమణారావు పుట్టినరోజును పురస్కరించుకొని సీఎం, ఎమ్మెల్యే లకు శుభాకాంక్షలు తెలుపుతూ పట్టణంలోని రాజీవ్ రహదారి వెంట, ప్రధాన రోడ్లపై, రహదారులను హోర్డింగులు, ఫ్లెక్సీలతో నింపి వేసి వారిపై అభిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు వేగోళం అబ్బయ్య గౌడ్, డి.దామోదరావు, పన్నాల రాములు, పడాల అజయ్ గౌడ్, జానీ, మాజీ సర్పంచ్ సత్యనారాయణ రావు, ఎం. రవీందర్, కే. ప్రకాష్ రావు, అంతటి సాగర్, అంతటి లక్ష్మణ్, అభినవ్ గౌడ్, డి. శ్రీనివాసరావు, అమీరిశెట్టి రాజలింగం, అమీరిశెట్టి తిరుపతి, ఫరూక్, బాబార్, వసీం, ఆసిఫ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ అమీనుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జన్మదిన వేడుకల్లో సామాజిక స్ఫూర్తి



**ప్రజాపక్షం/వేములవాడ:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శనివారం వేములవాడ పట్టణంలోని పేద, ఆర్థికంగా వెనుక బడిన మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలపాలనలో కొత్త మార్గ దర్శకత్వం చూపు తున్నారని ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి దిశగా సాగుతోందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి ప్రజా సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఆయనకు వేములవాడ రాజన్న ఆశీస్సులతో శారీరక,మానసిక ఆరోగ్యాలు కలగాలని కోరుతూ ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఎల్లవేళలా సామాజిక సేవలో ముందుంటుందని పేద విద్యార్థులకు ఆర్థిక సహాయం ఆపదలో ఉన్న పేదలకు ఆర్థిక చేయూత అందించడం పేదలకు,భక్తులకు అన్నదాన కార్యక్రమాలు పర్యావరణ పరిరక్షణ వంటివి మా ట్రస్ట్ నిరంతర కార్యక్రమాలు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు డాక్టర్ బెజ్జంకి రవీందర్, వొడ్యాల వేణు, జూలపల్లి రాజు,గొండ ప్రసాద్, సగ్గు రాహుల్ తదితరులు పాల్గొని చీరల పంపిణీలో భాగస్వాములయ్యారు. ప్రమాద స్థితిలో ఉన్న పేద కుటుంబాల పట్ల దయా భావం చూపి సమాజానికి అండగా నిలవడం మానవత్వానికి మించిన సేవ అని పేర్కొన్నారు.

## రేపు రామగుండంలో పిఎం అప్రంటిషిప్ మేళా

**ప్రజాపక్షం/గోదావరిఖని :** రామగుండం పట్టణంలోని ప్రభుత్వ ఐ.టి.ఐ.లో సోమవారం ఉదయం 10 గంటలకు ప్రధాన మంత్రి జాతీయ అప్రంటిషిప్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఐ.టి.ఐ. ప్రిన్సిపాల్ ఈ.సురేందర్, ట్రైనింగ్ ఆఫీసర్ పి.విద్యాసాగర్‌రెడ్డిలు తెలిపారు. ఈ మేళాలో ఎల్అండ్‌టి వరుణ్ మోటార్స్, స్నైడర్ ఎలక్ట్రికల్స్, తోషిబా మానుఫ్యాక్చరింగ్, ఉషా ఇంటర్నేషనల్, బసంత్‌నగర్ అల్ట్రాటెక్ సిమెంటు, రేడియాల్ సోలార్, రాణే ఇంజిన్వాల్వ్, ఆదర్శ మోటార్స్ వంటి ప్రముఖ కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. అప్రంటిషిప్ చేయాలనుకున్న అభ్యర్థులు www.apprenticeshipindia.gov.in ఆన్‌లైన్ ద్వారా తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. అప్రంటిషిప్ ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పత్రం, పదో తరగతి మోమో, ఐ.టి.ఐ. ఉత్తీర్ణత, టి.సి., ఆధార్‌కార్డు పత్రాలతో హాజరు కావాలని ఆయన కోరారు.

## పాత నేరస్తులకు సిఐ కౌన్సిలింగ్



**ప్రజాపక్షం/ముత్తారం :** నేర నియంత్రణ,శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ సిపి ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా ముత్తారం పోలీసు స్టేషన్ లో మంథని సిఐ రాజు గౌడ్,ఎస్సై రవికుమార్ ఆధ్వర్యంలో ముత్తారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన నేరచరిత్రగల వారికి, పాత నేరస్తులకు, చెడునడవడిక కలిగిన వ్యక్తులకు శనివారం పోలీస్ స్టేషన్ లో కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐ రాజు మాట్లాడుతూ .. పాత నేరస్తులు చెడు అలవాట్లకు స్వస్తి చెప్పి సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఎవరైనా దానికి భిన్నంగా వ్యవహరిస్తే ఉపేక్షిందిలేదని స్పష్టం చేశారు.ఎక్కడ చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడినా చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల ఆదేశాలు, సూచనలను పెడచెవిన పెట్టి ప్రజా శాంతికి భంగం కలిగిస్తే చట్టపరమైన మరింత కేసులు నమోదు చేస్తామని తెలిపారు. అనుమానితుల కదలికలను పోలీసుశాఖ ఎల్లప్పుడూ గమనిస్తూ ప్రత్యేక నిఘా ఉంచుతోందని, నేర ప్రకృత్తి విడనాడాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మంథని సిఐ రాజు గౌడ్, ఎస్సై రవికుమార్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పేద వృద్ధురాలికి నిత్యవసర వస్తువులు పంపిణీ

**ప్రజాపక్షం/ముత్తారం :** శ్రీ వైద్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంథని పట్టణంలోని అంబేద్కర్ నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద వృద్ధురాలు ఆవునూరి గట్టమ్మకు శనివారం నిత్యవసర వస్తువులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఇన్కమ్ టాక్స్ కన్సల్టెంట్ సిరిముళ్ల రామ్మోహన్ సహకారం అందించారు.రామ్మోహన్ కూతురు అమెరికాకు వెళ్ళే సందర్భంగా, నిరుపేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఒక నిరుపేద కుటుంబానికి ఈ సేవను అందించారు.ఫౌండేషన్ చైర్మన్ తమ ప్రశంసలు కృతజ్ఞతలు తెలిపారు.సంఘ సభ్యుల సేవా దృక్పథంసామాజిక బాధ్యతగా, ప్రముఖుల కుటుంబ సభ్యులు విదేశాలకు వెళ్లే సందర్భంలో, తమ ప్రాంతంలోని అసహాయ వృద్ధులకు సహాయం చేయడంపై వైద్య ఫౌండేషన్ చైర్మన్, ఈ సేవా కార్యక్రమానికి సహకరించిన కుటుంబానికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## స్థానికులకే గదులు అద్దెకు ఇవ్వాలని విజ్ఞప్తి

**ప్రజాపక్షం/పెద్దపల్లి టౌన్ :** పెద్దపల్లి పట్టణంలో వ్యాపార సముదాయాలు, వ్యక్తిగత గదులను స్థానికులకే అద్దెకు ఇవ్వాలని భవన ఓనర్లను మార్వాడీ గో బ్యాక్ జెఏసి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొంకూరి సురేందర్ సన్నీ, జిల్లా కన్వీనర్ పోలం సతీష్ యాదవ్, కో కన్వీనర్ కళ్ళేపల్లి రవి కోరారు. ఈ మేరకు పెద్దపల్లి ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షులు మాదూరి వినోద్ కు శనివారం విజ్ఞాపన పత్రం అందజేశారు. పెద్దపల్లిలో మార్వాడీలకు ఇచ్చిన గదులను వాపస్ తీసుకుని స్థానికులకు ఇవ్వాలని కోరారు. తమ పోరాటానికి మద్దతు ఇచ్చి సహకరించాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో గద్దల వినయ్ కుమార్, బొడ్డుపల్లి రాంమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# విప్లవ విద్యార్థి అమరవీరుల ఆశయాలకు పోరాడుదాం

### పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు డి శ్రీకాంత్



**ప్రజాపక్షం / శ్రీరాంపూర్ :** విప్లవ విద్యార్థులు జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్, ప్రసాద్, కోలా శంకర్, చేరాలు, రంగవల్లి ఆశయాలను ఆదర్శంగా తీసుకొని శాస్త్రీయమైన విద్యాసాధనకు పోరాడాల్సిన బాధ్యత ప్రతి విద్యార్థి పైన ఉందని ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీకాంత్ అన్నారు. శనివారం శ్రీరాంపూర్‌లోని ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ కార్యాలయంలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ ఆధ్వర్యంలో విప్లవ విద్యార్థి అమరవీరుల వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో విద్యా వ్యతిరేక విధానాలు ముందుకు వస్తున్నాయని, యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నూతన విధానాల వలన యూనివర్సిటీలు స్వయం ప్రతిపత్తిని కోల్పోతున్నాయని ఆరోపించారు. ఉపకులపతిగా వ్యాపారవేత్తలు ఉండవచ్చు అనే అంశం యూనివర్సిటీలను వ్యాపార కేంద్రంగా మార్చేలా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాక యూనివర్సిటీలలో కార్పొరేట్ పెట్టుబడిదారులు, రాజకీయ నాయకులు ప్రవేశిస్తున్నారని అన్నారు. నూతన విద్యా విధానం 2020 కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చి విద్యార్థి పాఠ్య పుస్తకాలలో మతపరమైన అంశాలను ప్రవేశపెడుతున్నదని పేర్కొన్నారు. ఈరోజు బెనారస్ లాంటి యూనివర్సిటీలలో జ్యోతిష్యం, కర్మ సిద్ధాంతం, భూత వైద్యం ప్రవేశపెడుతుందని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ సర్కార్ పేద విద్యార్థులకు విద్యను దూరం చేసే కుట్రలు చేస్తున్నారని విమర్శించారు. కనీసం విద్యుత్ సౌకర్యం లేని స్కూల్స్ కూడా తెలంగాణ రాష్ట్రంలో ఉన్నాయని, కూర్చోవడానికి బెంచీలు కూడా లేవని, పాఠ్యాంశాలు బోధించడానికి టీచర్స్ కూడా కరువయ్యారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ స్టూడెంట్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు సికిందర్, జిల్లా నాయకులు కార్తీక్, వంశీ, అంజి, సూరి, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నిజాంసాగర్‌లోకి 9570 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో



**ప్రజాపక్షం/నిజాంసాగర్:** నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 9570 క్యూసెక్కుల నీరు ఇన్‌ఫ్లోగా వస్తుందని ప్రాజెక్టు ఏఈలు శనివారం ఒక సంయుక్త ప్రకటన ద్వారా తెలిపారు. వస్తున్న నీటిని అదే మోతాదులో 9,570 క్యూసెక్కుల నీరు మాంజీరాలోకి రెండు గేట్ల ద్వారా వదిలిపెడుతున్నట్లు చెప్పారు. నిజాంసాగర్ ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1405.00 అడుగులు, పూర్తి నీటి సామర్థ్యం 17.802 టీఎంసీలకు గాను పూర్తిస్థాయి నీటినిల్వలు నిలకడగా ఉంచుతూ ఎగువ నుండి వస్తున్న నీటిని మాంజీరాలోకి వదలుతున్నట్లు పేర్కొన్నారు.

## గోదావరిలో యువకుడు గల్లంతు



**ప్రజాపక్షం / జన్నారం :** జన్నారం మండలం పోనకల్ గ్రామానికి చెందిన యువకుడు గోదావరిలో స్నానం చేస్తుండగా ప్రవాహానికి గురై గల్లంతయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. పోనకల్ గ్రామానికి చెందిన గుండా శ్రావణకుమార్ శుక్రవారం నాడు తన నానమ్మ సంవత్సరీకం పూర్తి చేశాడు. శనివారం ఉదయం అతను గోదావరిలో స్నానం చేయడానికి వెళ్ళాడు. స్నానం చేస్తుండగా, ఊహించని విధంగా వచ్చిన నీటి ప్రవాహంలో చిక్కుకుని శ్రావణకుమార్ గల్లంతయ్యాడు. యువకుడు గల్లంతైన విషయం తెలియగానే పోలీసులు అగ్నిమాపక సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని యువకుడి కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో మండల విద్యార్థుల ప్రతిభ



**ప్రజాపక్షం / జన్నారం :** తెలంగాణ రాష్ట్ర కళోత్సవాలలో భాగంగా రాజేంద్రనగర్‌లోని తెలంగాణ ఇన్స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ హైదరాబాద్ వేదికగా నిర్వహించిన ట్రెడిషనల్ స్టోరీ టెల్లింగ్ రాష్ట్రస్థాయి పోటీల్లో మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కిష్టాపూర్ విద్యార్థులు ఎస్. అరవింద రాణి, కె. వర్షిత రెండో బహుమతి సాధించి ప్రతిభ చాటారు. అద్భుతమైన ప్రదర్శనతో రాష్ట్రవ్యాప్తంగా పాల్గొన్న అన్ని జిల్లాల విద్యార్థులను వారు ఆకట్టుకున్నారు. పోటీలో గెలిచిన విద్యార్థులకు రాష్ట్ర జాయింట్ డైరెక్టర్ చేతుల మీదుగా మెమెంటో, సర్టిఫికేట్, రూ.3000 నగదు బహుమతి అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్కార్ట్, గైడ్ టీచర్స్ బానావత్ ప్రకాష్, పాఠశాల ఉపాధ్యాయులు దాముక కమలాకర్ పాల్గొన్నారు. పోటీలో గెలిచిన విద్యార్థులను జిల్లా విద్యాధికారి యాదయ్య, సెక్టోరల్ ఆఫీసర్లు సత్యనారాయణ మూర్తి, చౌదరి, లక్ష్మి, భరత్, మండల విద్యాధికారి విజకుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుండ రాజన్న, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మంగ, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఒపెన్ జిమ్ ప్రారంభించిన జిఎం



**ప్రజాపక్షం / శ్రీరాంపుర్ :** శ్రీరాంపూర్‌లోని కృష్ణ కాలనీ శాంతి మైదానంలో జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ ఎస్ఆర్‌పి 3, 3ఎ గని వనరుల పెంపుదల ప్రణాళిక కమ్యూనిటీ కింద ఓపెన్ జిమ్‌లో భాగంగా శనివారం చిల్డ్రన్స్ ఊయల, జారుడుబండ, సీసా ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం వారికి కావలసిన అన్ని సౌకర్యాలను సంస్థ కల్పిస్తుందని పేర్కొన్నారు. అందులో భాగంగా పిల్లల ఆటలకు సంబంధించిన వాటిని ప్రారంభించుకోవడం సంతోషకరమని అన్నారు. వీటిని కాలనీ, పరిసర ప్రాంతాల ప్రజలు వారి పిల్లలు ఉపయోగించుకోవాలని సూచించారు. సంస్థ ఉద్యోగులు, వారి పిల్లలకు, పరిసర ప్రాంత ప్రజలకు కావలసిన అన్ని సౌకర్యాలను కల్పిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఒటు జిఎం సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, డిజిఎం పర్సనల్ ఎస్ అనిల్ కుమార్, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, ఐటి ప్రోగ్రామర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కంకాలమ్మ కేతేశ్వర స్వామి జాతరకు ఆహ్వానం



**ప్రజాపక్షం / ఆసిఫాబాద్ :** ఈ నెల 16న కొమరం భీం జిల్లా కౌటాల మండలంలో జరిగే కంకాలమ్మ కేతేశ్వర స్వామి జాతరకు రావాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కొక్కిరాల విశ్వ ప్రసాద్, మాజీ ఎంపిపి బాలేశ్వర్ గౌడ్‌లను కంకాలమ్మ జాతర కమిటీ సభ్యులు రాపాల శ్రీనివాస్ ఆహ్వాన పత్రిక అందించి ఆహ్వానించారు. జాతరకు వచ్చి కంకాలమ్మ అమ్మవారిని దర్శించుకోవాలని కమిటీ సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రెబ్బెన మండల అధ్యక్షులు లావుడ్య రమేష్, మైనార్టీ నాయకులు అసద్ భాయ్, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గం దేవాజీ, రెబ్బెన టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు వనమాల మురళీ, కలిమ్ భాయ్, గోపాల్ నాయక్ పాల్గొన్నారు.

## క్రీడల్లోనూ సత్తా చాటాలి

### ఎస్ఒటు జిఎం రాజమల్లు




**ప్రజాపక్షం / రెబ్బెన :** శ్రమతో బొగ్గు ఉత్పత్తిలో ప్రతిభ చూపుతున్న సింగరేణి ఉద్యోగులు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి క్రీడా పోటీల్లోనూ సత్తా చాటాలని బెల్లంపల్లి ఏరియా ఎస్ఒటు జిఎం రాజమల్లు అన్నారు. (డబ్ల్యు పి ఎస్ అండ్ జిఎ) 92వ వార్షిక క్రీడా పోటీల్లో భాగంగా శనివారం గోలేటిలోని శ్రీ భీమన్న మైదానంలో నియర్ బై ఫుట్ బాల్ పోటీలను డిజిఎం (ఐఇ) ఉజ్వల్ కుమార్ బెహరాతో కలిసి ఆయన ప్రారంభించారు. బెల్లంపల్లి, మందమర్రి ఏరియాల ఉద్యోగ క్రీడాకారులు ప్రతిదినం నైపుణ్యాన్ని పెంపొందించుకుంటూ సమిష్టిగా పోటీల్లో పాల్గొని కోల్ ఇండియా స్థాయిలో రాణించాలని కోరారు. ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ నాయకుడు జగ్గయ్య, స్పోర్ట్స్ సూపర్వైజర్ అశోక్, స్పోర్ట్స్ కోఅర్డినేటర్ అన్వేష్, జనరల్ క్యాప్టెన్ పాల్గొన్నారు.

## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం/ముథోల్ :** మండల కేంద్రమైన ముథోల్ లోని బస్టాండ్ సమీపంలో తెలంగాణ రాష్ట్ర రెండో సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల ఇంచార్జీ రావుల గంగారెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు,అభిమానులు శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా కేక్ కట్ చేసి సీఎం రేవంత్ రెడ్డి 56వ జన్మదిన వేడుకల్లో భాగంగా సంతోషంగా స్వీట్లు,మిఠాయిల ను పంచుకొని సీఎం రేవంత్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

**ప్రజాపక్షం / మంచిర్యాల టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు పార్టీ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించాయి. ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ రావు నివాసంలో కేక్ కటింగ్ కార్యక్రమం నిర్వహించిన అనంతరం, పట్టణ అధ్యక్షులు తూముల నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో రాష్ట్రం సాధించిన విజయాలను వివరించారు. ప్రేమ్ సాగర్ రావు నాయకత్వంలో నిర్వహించిన ఇంద్రవెల్లి సభ పార్టీ అధికారంలోకి వస్తుందనే నమ్మకాన్ని కల్పించిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో ఎక్కడా లేని విధంగా రైతులకు ఒకేసారి రూ. 2 లక్షల రుణ మాఫీ చేసిందని, మొట్టమొదటిసారి కుల గణన నిర్వహించి, 42 శాతం బిసిలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రయత్నం చేస్తుందని పేర్కొన్నారు. పేదలకు సన్న బియ్యం పంపిణీ, విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి, గ్రూప్ 1, గ్రూప్ 2 పరీక్షలు నిర్వహించి ఉద్యోగాలు ఇవ్వడం వంటి సంస్కరణలను ప్రభుత్వం చేపట్టిందని కొనియాడారు. మంచిర్యాల ఎంఎల్ఎ ప్రేమ్ సాగర్ రావు కోరిక మేరకు నియోజకవర్గ అభివృద్ధికి ముఖ్యమంత్రి అనేక నిధులు కేటాయించారని తెలియజేశారు. మంచిర్యాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండాలి

### బెల్లంపల్లి రూరల్ సిఐ హనోక్

**ప్రజాపక్షం / బెల్లంపల్లి :** బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని రౌడీ షీటర్లు చట్టవిరుద్ధ కార్యకలాపాలకు దూరంగా ఉండి సమాజంలో కలిసిపోవాలని బెల్లంపల్లి రూరల్ సిఐ హనోక్ అన్నారు. శనివారం బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలోని షీటర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సిహెచ్. హనోక్ మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ చట్టవిరుద్ధ కార్యకలాపాలలో పాల్గొనకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలీసుల సూచనలు అతిక్రమిస్తే ఎదురయ్యే తీవ్ర పరిణామాలను దృష్టిలో ఉంచుకొని భవిష్యత్తులో సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. రౌడీ షీటర్ల పై నిరంతరం పోలీసుల నిఘా ఉంటుంది అని, సమాజం పట్ల గౌరవంతో మెలగాలని అన్నారు.

# అంగన్‌వాడీ కేంద్రాల్లోనే పిఎం శ్రీ,ప్రీ ప్రైమరీ విద్యను నిర్వహించాలి

### తెలంగాణ అంగన్వాడీ యూనియన్ డిమాండ్




**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు)2వ మహాసభలు నిర్మల్ టి.ఎన్.జీ.వో భవనంలో ఘనంగా జరిగాయి.ఈ మహాసభల్లో యూనియన్ నాయకులు కీలక డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు.యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు కె.సునీత ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ,ప్రీ ప్రైమరీ,పీఎంశ్రీ(ప్రైం మినిస్టర్స్ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) విద్యను అంగన్‌వాడీ కేంద్రాలలోనే నిర్వహించాలని డిమాండ్ చేశారు.అలాగే,అంగన్‌వాడీలకు కనీస వేతనం,పెన్షన్ చెల్లించాలని,ఐసిడిఎస్ ను పర్మినెంట్ చేయాలని కోరారు.ముఖ్యంగా,పోషన్ ట్రాకర్ యాప్‌లో అమలు చేస్తున్న ఎఫ్ఆర్ఎస్ (ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్) విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని క.సునీత డిమాండ్ చేశారు.ఎఫ్ఆర్ఎస్ వ్యవస్థకు మంచి ఇంటర్నెట్ సిగ్నల్,డివైసులు అవసరమని,గ్రామీణ ప్రాంతాల్లో ఇవి లేకపోవడం వల్ల ఆహార పంపిణీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని,ఆమె తెలిపారు.అంతేకాకుండా,గర్భిణీ స్త్రీలు,పిల్లల ముఖ చిత్రాలు సేకరించడం,ఆధార్ లింక్‌తో ఓటీపీ ధృవీకరణ వంటి వాటి వలన డేటా దుర్వినియోగం,సైబర్ మోసాల ప్రమాదం పెరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కార్యదర్శి బొమ్మని సురేష్ మాట్లాడుతూ,పీఎంశ్రీ,ప్రీ స్కూల్ విద్యను పాఠశాలలకు మార్చితే,పిల్లలు అంగన్వాడీ కేంద్రాలలో నిర్వహించే పోషకాహారం,ఆరోగ్య పరీక్షలు కోల్పోతారని హెచ్చరించారు.అంగన్వాడీ కేంద్రాలు చదువుతో పాటు ఆహారం,ఆరోగ్య సంరక్షణ అందిస్తాయని,ఇది పిల్లల ఆకలి,ఆరోగ్య సమస్యలను తగ్గిస్తుందని చెప్పారు.అంగన్వాడీ కార్యకర్తలు చిన్న పిల్లల చదువు బోధనలో శిక్షణ పొంది ఉన్నారని,పల్లెల్లో లక్షలాది అంగన్వాడీలు ఉండటం వల్ల పేద,గ్రామీణ పిల్లలు సులభంగా విద్యను అందుకోగలరని ఆయన స్పష్టం చేశారు.ఈ ధర్నా కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జి.కిషన్,ఆదివాసీ గిరిజన సంఘం కార్యదర్శి తొడసం.శంభు,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గంగారాము తదితరులు పాల్గొన్నారు.

### నూతన జిల్లా కమిటీ ఎన్నిక..

మహాసభల సందర్భంగా తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియూ)నూతన జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.జిల్లా గౌరవ అధ్యక్షుడు అ.రాజమణి జిల్లా అధ్యక్షుడు బి.లలిత ఉపాధ్యక్షుడు హెచ్.పద్మ, కమల,ర జియా, లావణ్య జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శైలేజా సహాయ కార్యదర్శి కవిత,కళ,రాధా,భాగ్య,రమ్య,ఎన్.గీత జిల్లా కోశాధికారి బి.ప్రసాద జిల్లా కమిటీ సభ్యులు అనురాధ,జయశ్రీ,యం.సత్య,రాధా,హేమలత,ట్.రాతవ్వ,రాణి,మునేంద్ర,రత్నమాల,రాజేశ్వరి,సావిత్రి,నర్సమ్మ ఎన్నికయ్యారు.

# నిర్మల్ వాసవి కిడ్స్ పాఠశాలలో తల్లిదండ్రులకు సమగ్ర అవగాహన సదస్సు

### ఎన్.సి.ఎఫ్ ఫౌండేషన్ స్టేజ్ 2022 పై అవగాహన



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** నిర్మల్ జిల్లా కేంద్రంలోని వాసవి కిడ్స్ పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రుల కోసం ఒక ముఖ్యమైన సమగ్ర అవగాహన సదస్సును విజయవంతంగా నిర్వహించారు.(ఎన్‌సిఎఫ్) ఫౌండేషన్ స్టేజ్ 2022 మార్గదర్శకాలపై తల్లిదండ్రులకు పూర్తి అవగాహన కల్పించడమే ఈ సదస్సు ముఖ్య ఉద్దేశం.ఈ సదస్సులో భాగంగా,విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి సంబంధించిన కీలక రంగాలపై చర్చించారు.పిల్లల సామాజిక,భావోద్వేగ అభివృద్ధిని మెరుగుపరచడం, వారిలో సానుభూతి,ఆత్మవిశ్వాసం,సహకా రం వంటి లక్షణాలను పెంపొందించడం ఎంత ము ఖ్యమో వివరించారు.పిల్లల అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనలో తల్లిదండ్రులు ముఖ్య భాగస్వామ్యులుగా వ్యవహరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.అంతేకాక, ఆరోగ్యం ,శారీరక అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ,క్రమమైన వ్యాయామం,ఆటల ప్రాముఖ్యతను తెలిపారు.పిల్లల సృజనాత్మకతను పెంచే అంశాలు,వారిని ప్రశ్నలు అడగడానికి ప్రోత్సహించడం,ఊహాశక్తిని వాడడం ద్వారా చుట్టుపక్కల ప్రపంచాన్ని తెలుసుకునేలా చేయడం వంటి విషయాలపై అవగాహన కల్పించారు .ముఖ్యంగా,ఎన్.సి.ఎఫ్ఎఫ్ఎస్ (నేషనల్ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ ఫర్ ఫౌండేషన్ స్టేజ్) లోని 13 కరిక్యులమ్ గోల్స్ ను (పాఠ్యాంశ లక్ష్యాలను)3 నుండి 8 సంవత్సరాల వయస్సు గల విద్యార్థులకు ఎలా అన్వయించాలి,వారి పురోగతిని ఎలా గుర్తించి,అభివృద్ధి చెందేలా ప్రోత్సహించాలో వివరించారు. వి4సి ఎడ్యుకేషన్ ఫౌండర్, సీఈఓ వేణుగోపా ల్ రెడ్డి హాజరై విలువైన అంశాలను వివరించారు. పాఠశాల డైరెక్టర్ జగదీశ్వర్ రెడ్డి,కరస్పాండెం ట్ పోతారెడ్డి,ప్రిన్సిపల సుహాసిని,ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నిర్మల్ టౌన్ :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు డీసీసీ (జిల్లా కాంగ్రెస్ కమిటీ) క్యాంపు కార్యాలయంలో శనివారం రోజున అత్యంత ఉల్లాసంగా ఘనంగా జరిగాయి,ముఖ్యమంత్రి నాయకత్వం పట్ల అభిమానాన్ని చాటుకుంటూ పార్టీ శ్రేణులు ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావు కేకు కట్ చేసి,అక్కడికి చేరుకున్న పార్టీ నాయకులకు,కార్యకర్తలకు పంచి తినిపించారు.అనంతరం ఆయన ప్రసంగిస్తూ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేవలం ఒక నాయకుడిగా కాకుండా తెలంగాణ రాష్ట్ర ప్రగతికి సరికొత్త దిశానిరేశకుడిగా నిలుస్తున్నారని కొనియాడారు.రేవంత్ రెడ్డి పాలనా దక్షత,ప్రజలతో ఆయనకున్న అనుబంధం యువతకు గొప్ప ప్రేరణగా ఉందని,ఆయన నాయకత్వంలో రాష్ట్రం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని శ్రీహరి రావు విశ్వాసం వ్యక్తం చేశారు.శ్రీహరి రావు ప్రత్యేకంగా నిర్మల్,సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లుఅయిన సోమ భీమ్ రెడ్డి,అబ్దుల్ హాదిలకు కేకు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీకి చెందిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని,కేక్ కట్ చేస్తూ సంతోషంగా సంబరాలు జరుపుకున్నారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కి దీర్ఘాయుష్షు ప్రసాదించాలని ఆయన నిండు నూరేళ్లు ప్రజలకు సేవ చేయాలని,ఆయన తెలంగాణ రాష్ట్రం మరింత సుసంపన్నం కావాలని అందరూ కోరుకున్నారు.

**ప్రజాపక్షం/బైంసా :** బైంసా పట్టణంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.మాజీ శాసనసభ్యుడు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజ ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,నిరుపేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు,నూతన రేషన్ కార్డులు మంజూరు ప్రతి గ్రామంలో 5 నుంచి 50 వరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపట్టడం జరిగింది.వాటికి సంబంధించిన డబ్బులు కూడా రిలీజ్ కావటం జరుగుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్ రావు పాటిల్ వైస్ చైర్మన్ ఎండి ఫరూక్ అహ్మద్ మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు,మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ పోతారెడ్డి,ఎఎంసి డైరెక్టర్ లు రమేష్,దత్తు రామ్ పటిల్,అరుణ్,బైంసా మండల కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు దీక్షిత్,మాజీ సర్పంచ్ లు దుప్పి గణేష్, మక్బుల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మజీద్ చౌదరి ,హైమద్ ఖాన్,ఎస్‌డి ఆలా,రసూల్ కురుషి ,సోమాజి, కిషన్,గున్నుబాయి,ఇమ్రాన్,అవినాష్, అర్జున్, ప్రవీణ్,లాల,సాయి కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఆర్.ఎంపీ ల సేవలు విస్మరించడం తగదు

### బైంసా డివిజన్ అధ్యక్షుడు మోహన్



**ప్రజాపక్షం/బైంసా :** గ్రామీణ ప్రాంతాల్లో ప్రథమ చికిత్సలను నిర్వహిస్తున్న ఆర్ఎంపీల సేవలను ప్రభుత్వం విస్మరించడం తగదని బైంసా డివిజన్ అధ్యక్షుడు మోహన్ అన్నారు.కుబీర్ మండల కేంద్రంలో నిర్వహించిన ఆర్.ఎం.పి అసోసియేషన్ సమావేశంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గాన్ని సన్మానించిన సందర్భందగా మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో సూచించిన మేరకు గ్రామీణ ప్రాంతాల్లోని ఆర్ఎంపి,పిఎంపి లకు శిక్షణను అందించి గుర్తింపుతో పాటు ఉపాధి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కుబీర్ మండల అధ్యక్షుడు గంధం పోశెట్టి,బైంసా మండల అధ్యక్షుడు కదం అర్జున్ పటేల్,మాజీ అధ్యక్షుడు శంకర్,ఉపాధ్యక్షుడు సుదర్శన్,కార్యదర్శి లక్ష్మ ణ్,దత్తు సింగ్ ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య



**ప్రజాపక్షం/తానూర్ :** మద్యానికి బానిసై ఒకరి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని బోసి గ్రామ సమీపంలో గల జాతీయ రహదారిలోని ఒక డాబా లో చోటుచేసుకుంది.మండలంలోని బామిని గ్రామానికి చెందిన బాశెట్టి రాజు (40)శుక్రవారం అర్ధరాత్రి ఉరి వేసుకొని మృతి చెందాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రాజు దాబాలో వంట మాస్టర్గా జీతం చేసేవాడు,అతిగా మద్యం సేవించడం వలన మద్యానికి బానిసయి కొన్ని రోజులు మద్యం మానేయడంతో..మతిస్థిమితం అయినట్లుగా ఉన్నాడు శుక్రవారం రాత్రి మద్యం సేవించడంతో మద్యం మత్తులోనే ఉరివేసుకొని చనిపోయాడు మృతుడి భార్య పుష్ప ఫిర్యాదు మేరకు ఎస్సై హన్మండ్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.మృతుడికి ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

## ఘనంగా రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/నేరడిగొండ :** కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ ఆడే వసంతరావు ఆధ్వర్యంలో రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సంబరాలు చేసుకున్నారు.

## కాల్వ నరసింహస్వామి ఆలయానికి పోటెత్తిన భక్తులు



**ప్రజాపక్షం/దిలావర్‌పూర్ :** కార్తీక మాసం రెండవ శనివారం సెలవు దినం కావడంతో ఆలయాలన్నీ భక్తజన సందోహంతో నిండిపోయాయి.ఉదయం నుంచి ఆలయాలన్నీ భక్తులతో కిక్కిరిసిపోయాయి.జిల్లాలోని సుప్రసిద్ధ వైష్ణవ దేవాలయమైన శ్రీ కాల్వ లక్ష్మీ నరసింహస్వామి ఆలయం ఉదయం నుండే భక్తులు సుదూర ప్రాంతాల నుండి రావడంతో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చైర్మన్ అంగూర్ మహేందర్ ధర్మకర్తల మండలి తగు ఏర్పాట్లు చేయడం జరిగింది.దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు.స్వామివారి సేవలో ధర్మకర్తలు సూర నవీన్,కాశీనాథ్,దేవేందర్,నరసయ్య,పాల్గొన్నారు.

# సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర కీలకం

## ఆర్టీఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి



**ప్రజాపక్షం/ఎడపల్లిః** పాత్రికేయ వృత్తి ఎంతో ఉత్కృష్ట మైనదని, సమాజ నిర్మాణంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని సమాచార హక్కు(ఆర్టీఐ) కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి అన్నారు. శనివారం సికింద్రాబాద్‌లో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలం యోధులకు అభినందన మందార మాల పేరిట జరిగిన ఆర్యవైశ్య జర్నలిస్టుల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాచార హక్కు(ఆర్టీఐ) కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి మాట్లాడుతూ.. శ్రమ ఎక్కువ, ఫలితం తక్కువ అయినప్పటికీ సమాజం పట్ల బాధ్యతతో పని చేస్తున్న జర్నలిస్టులను ఆయన కొనియాడారు. జర్నలిస్టుల కృషి అభినందనీయమని, వారి శ్రమను గుర్తించి, బాధ్యతను పెంచే విధంగా వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆర్యవైశ్య జర్నలిస్టులందరినీ ఒకే వేదికపైకి తీసుక వచ్చి ఘనంగా సన్మానించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఆర్యవైశ్య జర్నలిస్టులు దేశం కోసం త్యాగం చేసిన మహాత్మా గాంధీ, పొట్టి శ్రీరాములు వారసులుగా సమాజ సంక్షేమానికి కృషి చేయాలని అయోధ్య రెడ్డి పిలుపునిచ్చారు. వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ మాట్లాడుతూ.. తమ క్లబ్ కేవలం వైశ్యులకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాలకు సేవా కార్యక్రమాలు అందిస్తుందని వివరించారు. సమాజ నిర్మాణంలో పాత్రికేయుల కీలక పాత్రను గుర్తిస్తూ ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రామకృష్ణ వివరించారు. రాష్ట్రం నలుమూలల నుంచి వందలాదిగా ఆర్యవైశ్య జర్నలిస్టులు తరలిరావడం పట్ల ఆయన హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్టీఐ కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అంతర్జాతీయ అధ్యక్షుడు ఇరుకుల్ల రామకృష్ణ చేతుల మీదుగా జర్నలిస్టులందరికీ వాసవి మీడియా రత్న పురస్కారాలను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రతినిధులు దోనపాటి వెంకటేశ్వర రావు, సిద్ధ సూర్య ప్రకాష్ రావు, బోడ సూర్య ప్రకాష్, గార్లపాటి శ్రీనివాసులు, సుజాత రమేష్ బాబుతో పాటు సీనియర్ జర్నలిస్ట్ అంజయ్య, డబ్ల్యుజేఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రావికంటి శ్రీనివాస్ తదితరులు ప్రసంగించారు. తెలంగాణ రాష్ట్రంలోని ఆర్యవైశ్య జర్నలిస్టులు, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సిఎం రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/బోధన్ః** నిజామాబాద్ జిల్లా వర్ని మండల కేంద్రంలో పీసీసీ డెలిగేట్ డాక్టర్ కూనీపూర్ రాజారెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు సీఎం జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి, సీఎంకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వర్ని సొసైటీ ఛైర్మన్ నామాల సాయిబాబు, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నేమాని రఘు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు నారెడ్ల సాయిలు, కలాల్ గిరి, చంద దత్తు, మండల యూత్ కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు కొత్తోల రాములు, మారుతి సేట్, రమేష్ గౌడ్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జి అవేజ్, యునుస్, మొండి భూమయ్య, కురుమే లక్ష్మణ్, విఠల్, కాశీ, వసంత్, కబీర్, గిరి శంకర్, నవీన్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, హన్మండ్లు, అప్పారావ్, నారాయణ మహారాజ్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోర్తాడ్ః** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో, మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని వేడుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మోర్తాడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముత్యాల రాములు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు లడ్డు గంగాధర్, పట్టణ అధ్యక్షుడు పుప్పాల అశోక్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కం అశోక్, దేవేందర్, శ్రీనివాస్, ఎంసీ గంగాధర్, సుంకేట్ రాజేష్, నాగ భూషణ్, దొన్కల్ రవి, మల్లికార్జున్, ఎర్రం శ్రీనివాస్, పాలెం గ్రామ అధ్యక్షుడు ఏనుగు మోహన్, తిమ్మాపూర్ అధ్యక్షుడు కుంట శ్రీనివాస్, మోర్తాడ్ మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం / నందిపేట్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద మహిపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్నారు. రాష్ట్ర రైతులకు, మహిళలకు ఎన్నో సేవలు చేశారని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు.

**ప్రజాపక్షం/కమ్మర్‌పల్లి :** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకెట రవి ఆధ్వర్యంలో శనిఆవరం సిఎం రేవంత్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేఇ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సుంకెట రవి మాట్లాడుతూ పీసీసీ అధ్యక్షునిగా ఉండి గ్రామ గ్రామాన పాదయాత్ర చేసి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకితీసుకవచ్చారని కొనియాడారు. ఆయన నాయకత్వంలో రైతులకు, మహిళలకు, నిరుద్యోగ యువతకు ఎన్నో సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.మార్కెట్ కమిటీ అధ్యక్షులు పాలెపు నర్సయ్య, తిప్పిరెడ్డి శ్రీనివాస్, తక్కూరి దేవేందర్, ప్రవీన్, గణేష్, కిషన్, మల్లయ్య, పాషా, అజహార్, శ్రీనివాస్, నాగరాజు, శేఖర్, అరవింద్, రంజిత్, నరేష్, రాజేశ్వర్, నరేందర్, గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతాం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుదామని టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్.పద్మలు అన్నారు. శనివారం ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టియుసిఐ) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా పద్మశాలి భవనం కోటగల్లీలో రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. టియుసిఐ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్ జెండావిష్కరించారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.సుధాకర్ అమరవీరుల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. టియుసిఐ ఆల్ ఇండియా ఉపాధ్యక్షులు వనమాల కృష్ణ ప్రారంభోపన్యాసం చేశారు. టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు కె.సూర్యం, ఎస్ఎల్.పద్మలు భారత కార్మికోద్యమం, కార్మిక హక్కులు, చట్టాలపై క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా టియుసిఐ రాష్ట్ర అధ్యక్షులు సూర్యం, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ఎల్.పద్మలు మాట్లాడుతూ సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామన్న మోడీ ఇప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదన్నారు. పైగా ఉన్న ఉద్యోగాలను తొలగిస్తున్నారన్నారు. ప్రభుత్వ సంస్థలను కార్పోరేట్ కంపెనీలను అప్పగిస్తున్నారన్నారు. కార్మికులకు ఉద్యోగ ఆరోగ్య భద్రతను దూరం చేస్తుందన్నారు. కార్మిక హక్కులను అడుగడుగునా కాలరాస్తున్నారన్నారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను రద్దు చేసి కార్పోరేట్ కంపెనీలకు అనుకూల చ్టాలను తీసుకొస్తున్నారని ఆరోపించారు. అందులో భాగంగానే నాలుగు లేబర్ కోడ్లు అన్నారు. గత కేసీఆర్ ప్రభుత్వం ప్రస్తుత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అటు ఇటుగా కేంద్ర ప్రభుత్వం వైఖరిని అవలంభిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడం లేదని ఆరోపించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాల్సిన బాధ్యత ప్రధానంగా కార్మిక మార్గంపైనే ఉన్నదన్నారు. కార్యక్రమంలో అరుణోదయ కళాకారులు



తమ పాటలతో చైతన్యపర్చారు. ఈ శిక్షణా తరగతుల్లో టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు ఎం. వెంకన్న, డి.రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి.మల్లేష్, జిల్లా కోశాధికారి సాయరెడ్డి, జిల్లా నాయకులు మురళి, రాజేశ్వర్, లింగం, కిరణ్, రవి, రెహనా వివిధ ప్రజాసంఘాల నాయకులు గోదావరి, కె.గణేష్, సాయిబాబా, అమూల్య, పద్మ, ఈశ్వరి, శోభ, సుమలత, సుజాత, లత, లాలయ్య, శాంతికుమార్, విజయ్, శ్రీధర్, రాజేశ్వర్, తారాచంద్ పాల్గొన్నారు.

# భామ్ని గ్రామంలో శ్రీనివాస్‌ను పరామర్శించిన నాయకులు



**ప్రజాపక్షం/లోకేశ్వరం :** బామ్ని కె గ్రామానికి చెందిన పల్లుగ ప్రశాంత్ సోదరుడు పల్లుగ శ్రీనివాస్ కొన్ని రోజుల నుంచి అనారోగ్యంతో బాధపడుతూ శనివారం రోజున మృతి చెందడంతో విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్,వారి వెంట బిఆర్ఎస్ మండల కన్వీనర్ కరిపే శ్యాం సుందర్,మాజీ ఎంపిటిసి దత్త పటేల్,మాజీ ఏఎంసి డైరెక్టర్ నాలం గంగయ్య,సోషల్ మీడియా మండల కన్వీనర్ బండి ప్రశాంత్,మాజీ ఉప సర్పంచ్ వినోద్,నాయకులు సుధాకర్,చింటూ,నరేష్ పాల్గొన్నారు.

# తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత

## రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర రవికుమార్



**ప్రజాపక్షం/నిజామాబాద్ :** తెలంగాణ ప్రజారాజ్యం పార్టీలో యువతకు ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షులు జీలుకర రవి కుమార్ అన్నారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తెలంగాణ జిల్లాలో పార్టీలో చేరడానికి చాలా మంది ఆసక్తి చూపెడుతున్నారన్నారు. రాజకీయ నాయకులుగా మంచి నాయకత్వం గల నాయకులను తయారుచేయం జరుగుతుందని అత్యధికంగా యువత కలిగిన మన రాష్ట్రంలో చాలా మంది యువకులు విద్యకు తగిన ఉద్యోగం లేకుండా సరైన ఉపాధి లేకుండా నష్టపోతున్నారన్నారు. ఇలా జరగకుండా ఉండాలి అంటే యువత రాజకీయ రంగ ప్రవేశం చేయాలన్నారు. తెలంగాణ ప్రజారాజ్యం పార్టీ పక్క లోకల్ అన్నారు. లోకల్ యువతకు చైతన్యవంతం చేయడమే తమ లక్ష్యమన్నారు. యువత తలుచుకుంటే ఏదైనా చేయవచ్చని, ఇప్పుడు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువతకు అవకాశం ఇస్తామన్నారు. ఈ మార్పు పల్లెల్లో నుంచి పట్టణం వరకు చేరాలని, గల్లి నుంచి ఢిల్లీ వరకు మేము పని చేస్తున్నామన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర నాయకులు రిటైర్డ్ ఐఏఎస్ కూనప రెడ్డి హరిప్రసాద్, ఆఫీసర్ రాష్ట్ర మహిళా నాయకులు విజయరెడ్డి, ఉదయసింగ్ పాల్గొన్నారు.

# విహాన్ సొసైటీ ఆలయానికి ఆర్థిక సాయం

**ప్రజాపక్షం/నిజామాబాద్ :** ఆలయానికి మా వంతు సహకారమందిస్తామని విహాన్ సొసైటీ వారు రావటం గొప్ప విషయమని ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని వినాయకనగర్ 54 పీట్ల ఆభయాంజనేయ స్వామి ఆలయ స్లాబు వేయటంపై పుంద్ర నరేష్‌రెడ్డి స్నేహితులందరూ కలిసి ఏర్పర్చుకున్న విహాన్ సొసైటీ ద్వారా 25 వేల చెక్కు అందజేశారు. సందర్భంగా ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీశైలం మాట్లాడుతూ ఆలయంలో స్లాబ్ పనులు నడుస్తున్న సందర్భంగా తమ వంతు సహకారం కూడా అందిస్తామని నరేష్‌రెడ్డి స్నేహితులందరూ కలిసి ఏర్పర్చుకున్న విహాన్ సొసైటీ ద్వారా ఆలయ స్లాబ్ నిర్మాణ పనులకుగాను అందజేయటం భక్తులకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. వారందరికి ఆభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నామన్నారు.

